


# కరపత్రం

SINCE 2014

శుక్రవారం ఆగస్ట్ 8 2025 | సంపుటి :0 | సంచిక :294 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

# బిసి బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడిపెంచండి

బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచాలని సిఎం రేవంత్ నేతృత్వంలోని బృందం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. పార్లమెంట్‌లోని రాజ్యసభ విపక్ష నేత ఛాంబర్‌కు వెళ్లిన సీఎం బృందం బీసీ పోరుబాట ధర్నా, ఇతర కార్యక్రమాల గురించి ఖర్గేకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలో కులగణన జరిగిన తీరు, అసెంబ్లీలో బిల్లుల ఆమోదం అంశాలను వివరించారు. బిల్లులను ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతి అపాయింట్‌మెంట్‌కు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు ఇండియా కూటమి పార్టీల ఎంపీలు సంఘీభావం తెలిపిన విషయాన్ని ఖర్గేకు సీఎం వివరించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో కులగణన చేపట్టిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ సర్వే లెక్కల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించి రాష్ట్రపతికి పంపాం. ఆ రిజర్వేషన్లపై పోరాడేందుకే దిల్లీకి వచ్చాం. జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించి కేంద్రాన్ని నిలదీశాం. గల్లీలో కాదు.. దిల్లీలోనే తేల్చుకుందామని దేశ రాజధానికి వచ్చాం. ఈ ధర్నాకు 100 మంది ఎంపీలు మద్దతు ఇచ్చారని సిఎం అన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా అడ్డుకున్నారు. ఆ అపాయింట్‌మెంట్ కోసం మంత్రివర్గం మొత్తం ఎదురు చూస్తోంది. రాష్ట్రపతిని కలిసే అవకాశం మాకు ఇవ్వకపోవడం శోచనీయం. ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు భాజపా చూస్తోందని మండిపడ్డారు.



- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సిఎం వినతి
- మంత్రులతో కలిసి ఖర్గేతో భేటీ అయిన రేవంత్
- బిసి బిల్లును బిజెపి, బిఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని ఆరోపణ
- బిఆర్ఎస్ శిఖండిపాత్ర పోషిస్తుందని మండిపాటు

పేజి 2లో ▶

## 2 లక్షల పింఛన్లు రద్దు చేశారు: మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2 లక్షల పింఛన్లను రద్దు చేసిందని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. పింఛను మొత్తం రూ.4వేలకు పెంచుతామని ఇంకా పెంచలేదని ఆయన విమర్శించారు. చంద్రబాబుకు గురుదక్షిణగా గోదావరి జలాలను తరలిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. కన్నేపల్లి పంపులను ఆన్‌చేస్తే అన్ని ప్రాజెక్టులు నిండుతాయన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ధర్నా చేస్తే కేసులు పెట్టారన్నారు.



## కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం: మంత్రి పొన్నం



## అడ్డదారుల్లో ఉద్యోగాలు రావు.. 3038 పోస్టుల భర్తీకి కసరత్తు మొదలైంది:



## అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన కారు.. ఇద్దరి మృతి




# రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్

- »అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తాం
- »కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలు
- »మళ్లీ కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారు
- »పార్టీమారిన ఎమ్మెల్యేల తీరు అధ్వాన్నం
- »తెలంగాణ భవన్‌లో కెటిఆర్ వెల్లడి



రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూముల విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు- వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టాలి.

పేజి 2లో ▶

# మెడికల్ కాలేజీలో గంజాయి కలకలం..

## 9 మంది విద్యార్థులకు డ్రగ్స్ పాజిటివ్




హైదరాబాద్: నగరంలోని మెడిసిటీ మెడికల్ కాలేజీలో గంజాయి కలకలం రేపింది. 'ఈగల్' పోలీసులు నిర్వహిస్తోన్న ఆపరేషన్‌లో కాలేజీకి గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ క్రమంలో డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న 82 మంది వినియోగదారులను పోలీసులు గుర్తించారు. వారిలో 32 మంది మెడిసిటీ మెడికల్ కాలేజీ విద్యార్థులు ఉన్నట్లుగా తేలింది. 24 మంది విద్యార్థులకు డ్రగ్స్ టెస్టు చేయగా.. 9 మందికి పాజిటివ్ వచ్చింది. వీరిలో ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. వీరంతా హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నారు. దీంతో ఈగల్ పోలీసులు, మెడిసిటీ కాలేజీ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు.

పేజి 2లో ▶

# సంపాదకీయం

## భారతీయ సంస్కృతీ వైభవ ప్రతీక చేనేత

మన దేశపు సాంస్కృతిక వైవిధ్యానికి, సుసంపన్న వారసత్వానికి ప్రతీక చేనేత రంగం. ఇది గ్రామీణ %- అర్ధ గ్రామీణ ప్రాంతాలలో లక్షలాది కుటుంబాలకు ప్రధాన జీవనోపాధి వనరుగా ఉన్నది. ప్రకృతిలోనే పుట్టిన ఈ రంగం పర్యావరణానుకూల ఉత్పత్తి విధానాలను అనుసరిస్తూ, తక్కువ మూలధనంతో పనిచేస్తుంది. అంతేకాక, మారుతున్న ఫ్యాషన్ ధోరణులకు, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సృజనాత్మక మార్పులకు అవకాశం కల్పిస్తుంది. స్వాతంత్ర్యానంతరం దేశంలో జరిగిన పారిశ్రామికీకరణ విధానాల మూలంగా టెక్స్‌టైల్ రంగంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడంతో చేనేత రంగం భారీ కుదుపులకు లోనైంది. ప్రభుత్వాల నుంచి సరైన ప్రోత్సాహం లేక అత్యంత నైపుణ్యత కలిగిన అనేక మంది చేనేత కార్మికులు వివిధ ఉపాధి పనుల నిమిత్తం ఇతర రంగాలకు, ప్రాంతాలకు వలస వెళ్ళిపోయారు. అయినప్పటికీ నేటికీ అనేక మంది తమ తరతరాల ఘన వారసత్వాన్ని నమ్ముకొని జీవనాన్ని కొనసాగిస్తున్నారు.

భారతదేశంలోని ప్రతి ప్రాంతానికీ ప్రత్యేకమైన చేనేత పరంపర ఉంది. ప్రత్యేక రకాల వస్త్రాలను తయారు చేయడంలో ఆయా ప్రాంతాలు ప్రసిద్ధి చెందాయి. చేనేత పరిశ్రమ ఒక గృహ ఆధారిత పరిశ్రమ. దేశంలో లక్షలాది మందికి ప్రత్యక్ష పరోక్ష ఉపాధిని అందిస్తున్నది. తక్కువ మూలధనంతో పర్యావరణహితమైన ఉత్పత్తులు ఈ పరిశ్రమను వేల సంవత్సరాలపాటు సజీవంగా నిలిపాయి. ప్రస్తుతం చేనేత పరిశ్రమ దాదాపు 3 లక్షలకు పైగా మగ్గాలతో దేశంలోనే అతిపెద్ద కుటీర పరిశ్రమగా ఉంది. ఈ రంగం మహిళా సాధికారతకు నేరుగా తోడ్పడుతున్నది. 2019-20 చేనేత జనాభా లెక్కల ప్రకారం ఈ రంగం గ్రామీణ ప్రాంతంలో రెండవ అతిపెద్ద ఉపాధిగా ఉంటూ, ప్రత్యక్ష, అనుబంధ కార్యకలాపాలలో సుమారు దేశవ్యాప్తంగా 35.22 లక్షలమంది చేనేత కార్మికులకు ఉపాధిని కల్పిస్తుండగా, వీరిలో 25.46 లక్షలమంది అంటే దాదాపు 72శాతం మంది మహిళలే ఉన్నారని ఈ లెక్కలు తెలుపుతున్నాయి.

తెలంగాణలో చేనేత రంగానికి గొప్ప చరిత్ర ఉన్నది. ఈ రంగంలో అనుబంధ కార్మికులు సహా 59,325 మంది చేనేత కార్మికులు ఉన్నారు. రాష్ట్రంలో 41,556 మరమగ్గాలు పని చేస్తున్నాయి. రాష్ట్రంలో కాటన్-259, సిల్క్-40 వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి. చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్ పేరుతో ఒక అపెక్స్ సొసైటీ ఉన్నది. ఇక్కడి గ్రామాల్లో మగ్గాలపై నేసే వస్త్రాలకు ఖండాంతర ఖ్యాతి ఉంది. ఆయా ప్రాంతాలు ప్రత్యేకించిన కళాఖండాలుగా జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్ సైతం సాధించాయి. ఇక్కడి పోచంపల్లి ఇక్కత్ పట్టుచీరకు 2003లోనే జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్ జారీ అయింది. తెలంగాణలోని గద్వాల, సిరిసిల్ల, నారాయణ్‌పేట్, దుబ్బాక ప్రాంతాలు సైతం అద్భుతమైన చేనేత వస్త్ర రూపాలతో ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యత సంపాదించాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఉప్పాడ, మంగళగిరి డ్రెస్ మెటీరియల్స్, వేంకటగిరి జరీ చీరలు, ధర్మవరం సిల్క్ చీరలు, పెద్దాపురం పట్టు చీరలు, పొందూరు ఖాదీ వస్త్రాలు దేశవ్యాప్త ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. అలాగే కర్ణాటక రాష్ట్రంలోని అనేక క్లస్టర్లు సంప్రదాయ డిజైన్లకు, సున్నితమైన కళలకు ప్రసిద్ధి. చిత్రదుర్గ జిల్లాలోని మొళకాల్మూరు చీరలు, బాగలకోట్ జిల్లాలోని ఇల్కల్ చీరలు దేశవ్యాప్త దృష్టిని ఆకర్షించాయి. స్వాతంత్ర్య పోరాట కాలంలో మహాత్మాగాంధీజీ నాయకత్వంలో స్వదేశీ ఉద్యమం 1905 ఆగస్టు 7న ప్రారంభమైంది. ఇది దేశీయ పరిశ్రమలకు, ముఖ్యంగా చేతివృత్తి కార్మికులకు ప్రోత్సాహాన్ని ఇచ్చింది. దేశీయ సరుకుల వాడకాన్ని విరివిగా ప్రోత్సహిస్తూ గాంధీ గారు స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించిన ఆగస్టు 7నే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 2016లో జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించి ఆ రంగానికి వెన్ను దన్నుగా నిలిచింది.

కేంద్ర ప్రభుత్వం 2025-26 సంవత్సర బడ్జెట్‌లో దాదాపు రూ.5,272 కోట్లను ప్రకటించి చేనేత రంగానికి అండగా నిలిచింది. చేనేత కార్మికుల పిల్లలకు నేషనల్ ఓపెన్ యూనివర్సిటీలోనూ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ద్వారానూ విద్యా సౌకర్యం అందిస్తున్నది. తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పోచంపల్లి సిల్క్ టై అండ్ డై, గద్వాల, నారాయణపేట్ తదితర కేంద్రాల అభివృద్ధికి, వరంగల్, మహబూబ్‌నగర్‌లలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి వేల కోట్ల రూపాయలతో ఈ పరిశ్రమను అభివృద్ధి చేస్తోంది. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్, సిరిసిల్ల అపరేల్ పార్క్‌లో ఇంటెగ్రల్ స్కిల్ డెవలప్‌మెంట్ స్కీం ద్వారా కేంద్రం 75శాతం, రాష్ట్రం 25శాతం చొప్పున నిధులతో చేనేత కార్మికులకు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 'మహాత్మాగాంధీ బంకర్ బీమా యోజన' ద్వారా చేనేత కార్మికులకు ప్రమాద బీమాను కల్పిస్తోంది. ఈ పథకం నేతన్నలతో పాటు వారి మగ్గాలకు సైతం ప్రమాద బీమాను అందిస్తుంది. అలాగే ఈ పథకం ఆయా మగ్గాల ఫ్యాబ్రిక్ నాణ్యతను, ఉత్పాదకతను పెంచడానికి సాంకేతికతను అప్‌గ్రేడ్ చేయడంలో సహాయపడుతుంది. 'హత్‌కర్ఘ సమ్వర్ధన్ సహాయత ' పథకం ద్వారా నేతన్నలకు కావలసిన మగ్గాలు, తదితర ఇతర పరికరాల కొనుగోలుకై ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది. మోదీ ప్రభుత్వం తీసుకున్న 'ప్రత్యక్ష నగదు బదిలీ' ద్వారా చేనేత లబ్ధిదారులందరికీ నేరుగా కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి అందనున్నది. నిజమైన చేనేత వస్తువులకు గుర్తుగా 'చేనేత గుర్తు' (హ్యాండ్లూమ్ మార్క్) ద్వారా వినియోగదారులకు నకిలీల బెడద నుంచి రక్షణ కల్పిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ముద్ర' పథకంలోను చేనేత రంగానికి విరివిగా రుణాలు అందిస్తున్నది. కేంద్ర కార్మికశాఖ సైతం చేనేత కార్మికులకు 'పెహ్‌చాన్' (గుర్తింపు) కార్డులను అందజేసి వారికి వెనుదన్నుగా నిలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా దాదాపు రూ.400కోట్లను ఈ సంవత్సరం బడ్జెట్‌లో చేనేత రంగానికి కేటాయించింది. ప్రభుత్వం లక్ష రూపాయల లోపు చేనేత రుణాల మాఫీకి ముందుకురావడం ఎంతో శుభపరిణామం.

మన దేశంలో వ్యవసాయం తరువాత అతిపెద్ద ఉపాధి రంగం చేనేత రంగమే. ఈ రంగం అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉంది. ప్రతి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు వాటి అవసరాన్ని బట్టి విధిగా చేనేత శాలువాలు, బ్లాంకెట్స్, బెడ్‌షీట్స్, టవల్స్ వాడాలనే నిబంధనలు రూపొందించాల్సిన అవసరం ఉంది. తీవ్ర రుణ భారంతో సతమతమవుతున్న చేనేత రంగానికి దన్నుగా వడ్డీ లేని లేదా అత్యంత తక్కువ వడ్డీ గల రుణాలతో, గ్రాంటుల రూపంలోను, ఇతర సబ్సిడీలతో ప్రభుత్వాలు అండగా నిలబడాలి. ఇంతటి పోటీ ప్రపంచంలోనూ 'చేనేత'కు ఆదరణ ఎంత మాత్రం తగ్గలేదు. కానీ చేనేత వస్త్రాలను తయారు చేయడానికి వాడే నూలు, రంగు తదితర ముడిసరుకులను ప్రభుత్వం సబ్సిడీ ధరలకు అందించినట్టయితే ఆయా ఉత్పత్తులు చౌకధరల్లో ప్రజలకి అందుబాటులోకి వస్తాయి. స్థానిక నేతన్నలు నేసిన ఉత్పత్తులను దేశవ్యాప్తంగా అమ్మకాలు జరుపుకునేలా మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలి. మారుతున్న కాలంతో పాటు మారిన అత్యాధునిక సాంకేతికతను చేనేత రంగానికి అందించాలి. నేటి సమాజంలో రాజకీయ నాయకులను, ఇతర అధికారులను శాలువాలతో సన్మానించే సంస్కృతి పెరిగింది. చేనేతతో చేసిన ఎంబ్రాయిడరీ శాలువాలని ప్రముఖులు సన్మానించే కార్యక్రమాల్లో విరివిగా వాడాలి.

# బిసి బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడిపెంచండి

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని భాజపాతో భారత రాష్ట్ర సమితి అంటకాగుతోంది. భాజపా తప్పిదాలను భారత రాష్ట్రసమితి నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. మా ధర్నాలో ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలు పాల్గొనలేదు సరికదా.. మమ్మల్ని అవహేళన చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయి. వారిని బీసీ ద్రోహులుగా తెలంగాణ సమాజం భావిస్తోంది. ఏ సమస్యను దీర్ఘకాలం వాయిదా వేసినా అది మిమ్మల్నే బలితీసుకుంటుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ



ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని ఇ÷ూ చట్టం చేసిందని, ఇ÷ూ చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు- చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు- తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు.ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. కులగణన సర్వేపై కిషన్‌రెడ్డికి ప్రెజెంటేషన్ ఇస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డి డేట్, -టైమ్, ప్లేస్ ఫిక్స్ చేస్తే.. కిషన్‌రెడ్డి అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

## మెడికల్ కాలేజీలో గంజాయి కలకలం..

మొదటిపేజీ తరువాయి

డ్రగ్స్ వాడినట్లు తేలిన 9 మంది విద్యార్థులను డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు విద్యాసంస్థల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తామని ఈగల్ అధికారులు వెల్లడించారు.

కర్ణాటకలోని బీదర్‌కు చెందిన జరీనా బాను, అరఫాత్ అహ్మద్‌ఖాన్ గంజాయిని హైదరాబాద్‌కు తీసుకొచ్చి పలువురు పెడ్లర్లతో సరఫరా చేయిస్తున్నారు. నిందితుల బ్యాంక్ ఖాతాలు పరిశీలించగా.. రూ.1.5కోట్ల అనుమానాస్పద లావాదేవీలు వెలుగులోకి వచ్చాయి. అందులో రూ.26లక్షలు హైదరాబాద్‌కు చెందిన 51 మంది పెడ్లర్లు, మిగిలిన నగదు.. దాదాపు 100 మంది మధ్య లావాదేవీలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఆ వంద మందిలో ఈ 32 మంది మెడికల్ విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు.

## అడ్డదారుల్లో ఉద్యోగాలు రావు.. 3038 పోస్టుల భర్తీకి కసరత్తు మొదలైంది: సజ్జనార్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: టీజీఎస్‌ఆర్టీసీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉద్యోగార్థుల్ని కొందరు మోసం చేస్తున్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మేరకు తమ సంస్థ లో 3038 పోస్టుల భర్తీకి సంబంధించిన కసరత్తు మొదలైనట్లు ప్రకటించారు. ఈ పోస్టులకు ప్రభుత్వ నియామక బోర్డుల ద్వారా నోటిఫికేషన్ త్వరలోనే వెలువడనుందన్నారు. ఈ నియామక ప్రక్రియ మెరిట్ ఆధారంగా పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు.

"అడ్డదారుల్లో ఎవరికీ కూడా ఉద్యోగాలు రావు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభాలకు గురిచేసి డబ్బులు వసూలు చేసే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్యోగార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఆర్టీసీలో ఉద్యోగాల పేరిట ఎవరైనా మిమ్మల్ని సంప్రదిస్తే వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సంస్థ సూచిస్తోంది" అని పేర్కొన్నారు.

## అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన కారు.. ఇద్దరి మృతి

మొదటిపేజీ తరువాయి

శివంపేట: కారు చెట్టుకు ఢీకొని ఇద్దరు దుర్మరణం చెందిన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల గ్రామం వద్ద నర్సాపూర్ - తూప్రాన్ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన కొడకంచి బాలమణి (70), నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కారు డ్రైవర్ ఉప్పలపు ఆంజనేయులు (35) శివంపేట నుంచి నర్సాపూర్‌కు వెళ్తుండగా నర్సాపూర్-తూప్రాన్ 161 జాతీయ రహదారిపై శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల గ్రామం చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కారు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. సీటు బెల్టు పెట్టుకోకపోవడం, ఎయిర్ బెలూన్ తెరుచుకోకపోవడంతో బాలమణి, ఆంజనేయులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి శవపరీక్షకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోతదని తలకు మాసినోళ్లు అంటు-న్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు. ఆ పదిమంది ఎమ్మెల్యేలు విచిత్రంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మన పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కొంతమంది పార్టీ మారారు. ఇక పార్టీ మారిన తర్వాత.. పార్టీ మారినం అని చెప్పుకోవాలి కదా..! ఏ పార్టీలో ఉన్నావ్ అంటే ఈ పార్టీలో ఉన్నా అని చెప్పుకోవాలి. ఇక ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెళ్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా..? లేదా..? అని

కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎం-క్వై-÷-వరీ పెట్టి చెప్తారట. రేవంత్ రెడ్డి పరిపాలన వచ్చాక అనుభవాలు ఎంత తమాషాగా ఉన్నాయంటే.. పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఎట్ల తయారైదంటే.. మీరు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. మేం బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సుప్రీంకోర్టులో రాస్తున్నారు. మరి నువ్వు కండువా కప్పుకున్నావ్ కదా అంటే ఇది దేవుని కండువా అని అంటు-న్నరు. అది కాంగ్రెస్ కండువా కాదు అని చెబుతున్నరు. ఇలా 20 నెలలుగా విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది అని కేటీఆర్ విమర్శించారు.

## కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం: మంత్రి పొన్నం

దిల్లీ: బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ (%ూశీఅఅaఎ ూతీaపష్ట్రaసaతీ%) అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో




చాలా రాష్ట్రాల్లో బీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని పేర్కొన్నారు.

"శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషన్‌రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో దిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించదల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం" అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# రైతులకు తీవ్రమైనటువంటి మనోవేదన పడే విధంగా వర్షభావ పరిస్థితులు ఉన్నాయి.

**– భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు**




**కరపత్రం ప్రతినిధి హనుమకొండ ఆగస్టు 7**
హన్మకొండ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య

**– ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...**

ఈ రోజు రాష్ట్రంలో ఉండేటువంటి వర్షాబావ పరిస్థితి చూస్తుంటే చాలా నిరాశ జనకంగా రైతులకు తీవ్రమైనటువంటి మనోవేదన పడే విధంగా వర్షభావ పరిస్థితులు ఉన్నాయి.
వర్షాలు పడిన పడుకున్న రాష్ట్రాన్ని అన్నపూర్ణ రాష్ట్రంగా అవతరించలానే సదుద్దేశ్యంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచిన్నప్పటి నుండి ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక్క నిరూపయోగమైన ప్రాజెక్ట్ గా చూపెట్టాలానే ఒక్క దురుద్దేశ్యంతో దాదాపు రెండు సంవత్సరాల నుండి పంపులను ఆన్ చెయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని కరువు రాష్ట్రంగా చేయడానికి అహర్నిశలు పనిచేస్తునది అని చెప్పడానికి నిన్న జరిగిన రాష్ట్ర స్థాయి సమికృత నీటి ప్రణాళిక యాజమాన్య కమిటీ సమావేశం జరిగింది.అసలు సమావేశం ఎందుకు జరుగుతుంది ఏ ప్రాజెక్ట్ లో ఎన్ని నీళ్ళు ఉన్నాయి, ఉన్న నీళ్లను ఎవరికీ ఏ పద్ధతిలో ఇవ్వాలనే అధికారులు ఆలోచన చేస్తారు. అందులో భాగంగానే ఉమ్మడి వరంగల్ జిల్లా, నల్గొండ జిల్లాలకి నిన్న చూపిన గణంకాలలో ఒక్క చుక్క కూడా నీటి కేటాయింపు లేదు.ఎందుకంటే ఎల్ఎండి లో నీళ్ళు లేవు, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ లో నీళ్ళు లేవు అని కాబట్టి మాటలు చెప్పి చేతులు దులుపుకునే విదంగా రాష్ట్ర ప్రభుత్వం ఉంది.
మీ కక్ష, మీ పట్టింపు అన్ని కూడా కెసిఆర్ మీద పెట్టి ఘోష్ కమిటీ వేసి ఏకపక్షం గా నివేదిక ఇచ్చినట్టు మీ లీకులు చూస్తే అర్ధం అవుతుంది.కానీ ఒక్క రైతుగా నేను బాధపడుతున్న,ఈ వర్షాలు చూస్తుంటే ఇప్పటికి సాధారణ వర్షపాతం కంటే తక్కువగా నమోదు అయింది.గోదావరి నదిలో ప్రతి రోజు లక్ష నుండి లక్షా యాభైవేల క్యాసెక్కుల నీరు వృధాగా పోయి సముద్రంలో కలిసి పోతుంది.మిమ్మల్ని రైతులు నమ్మి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తారని, రైతు బందు రూ. 15,000/- ఇస్తారని,బోనస్ ఇస్తారని ఆశపడి ఓట్లు వేసిన పాపానికి రైతుబంధు రాం రాం చేసింద్రు.రుణమాఫీ కొంతమందికి ఏగొట్టిరు.చివరకు నీళ్లు అయినా ఇస్తారని అనుకుంటే అవి కూడా ఇవ్వకుండా కుట్ర చేస్తున్నారు.ఎందుకండీ రైతుల మీద ఇంత కక్ష.రేవంత్ రెడ్డి అంటుంటాడు నేను రైతు బిడ్డను అని నువ్వు రైతు బిడ్డవి కాదు,రియల్ ఎస్టేట్ బ్రోకర్ వి,
ఉత్తమ్ కుమార్ రెడ్డి నువ్వు ఇరిగేషన్ మంత్రి అని చెప్తా ఉన్నావు కదా నీ నియోజకవర్గానికి కూడా నీళ్ళు వస్తాయి ఈ దేవాదుల యొక్క నీళ్ళు, శ్రీరామ్ సాగర్ నీళ్ళు, మానేరు నీళ్ళు కూడా నీ నియోజకవర్గానికి వస్తాయి.
క్కడ ప్రజలు నిన్ను నమ్మి ఓట్లేసిన పాపానిక రైతుల మీద ఇంత కక్ష.
రోజు ప్రతిపక్ష పార్టీగా మీరు చేస్తున్నటువంటి దుర్మార్గలను సభ్య సమాజానికి తెలియ చేయాల్సిన బాధ్యత ఉంది.రైతుల యొక్క జీవితాలతో ఆడుకుంటున్నారు.రైతులను అడ్డం పెట్టుకుని కెసిఆర్ మీద కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు.తక్షణమే మోటార్లను ఆన్ చేయండి, మా రైతులను ఆదుకోండి, రైతుల ముఖంలో ఆందోళన లేకుండా చేయండి. రైతులకు యూరియా దొరకడం లేదు.ఓట్లేసిన పాపానికి ఇంత కష్టపడాలన, ఇంత గోస పడాల అని ఈ రోజు రైతులు ఆందోళన పడుతున్నారు.మన జిల్లాలోని దేవాదుల ఎత్తిపోతల పథకం ఉంది,దాని పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంది.

**కాళేశ్వరం ప్రాజెక్ట్ పిల్లర్లు ఇరిగినవి అని డ్రామాలు చేస్తున్నారు.**

కేటీఆర్ ని డ్రామా రావు అని నిన్న మాట్లాడిన రేవంత్ రెడ్డి.అసలు డ్రామాలు చేస్తున్నది రేవంత్ రెడ్డి.దేవాదుల ఎత్తిపోతల పథకానికి సంబంధించినటువంటి గోదావరి పరివాహక ప్రాంతంలో ఉండే పంపు హౌస్ లు ఇప్పటికి పూర్తి స్థాయిలో నడవడం లేదు.
ఇన్-టేక్ - వెల్ నుండి స్టార్ అయ్యి బీమ్ ఘనపూర్ చెరువుకి వస్తే అక్కడి నుండి చలివాగు ప్రాజెక్ట్ కి, రామప్ప చెరువులోకి, స్టేషన్ గణపుర నియోజకవర్గం లోకి వస్తాయి.అక్కడి నుండి చేర్యాల వరకు వెళ్తాయి.ఈ రోజు వరకు కూడా పూర్తి స్థాయిలో మోటార్లు నడవడం లేదు.
ఘన్పూర్,జనగామ, పాలకుర్తి ఇవ్వని లిఫ్ట్ ఇరిగేషన్ దేవాదుల ప్రాజెక్ట్ పై ఆధారపడి ఉన్న ప్రాంతాలు.
ఇక్కడ ఇద్దరు మంత్రులు ఉన్న మీరు ఏ రోజైన సమీక్ష చేశారా.
ఎన్ని నీళ్లు వస్తున్నాయి,ఎన్ని మోటార్లు నడుస్తున్నాయి, ఎన్ని క్యూబేక్స్ ల నీళ్ళు వస్తున్నాయి, నాకు తెలిసి 73 క్యూబేక్స్ ల నీళ్ళు రావాల్సింది.కానీ ఇప్పుడు భీమ్ ఘనపూర్ కి 57 క్యూబేక్స్ ల నీళ్ళు వస్తున్నాయి.ఎందుకు ఇంత తక్కువ వస్తున్నాయి అంటే మోటార్లు కాలిపోయాయి,పైప్ లైన్ లేకేజీలు ఉన్నాయి అని చేప్తున్నారు.ఇవ్వని ఎప్పుడు చేసుకోవాలండి ఎండాకాలంలో నీళ్ళు లేనప్పుడు రిపేర్ చేసుకోవాలి.కానీ పాలకులకు చిత్తశుద్ధి లేదు, ఎంత సేపు అధికారాన్ని అనుభవించాలనే కోరిక తప్ప, రైతులను ఆదుకోవాలనే చిత్త శుద్ధి లేదు.ఇప్పటికైనా ఇక్కడ ఉండే పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజలు మీకు ఓట్లేసి గెలిపించారు.
ఈ రోజు ఎల్ ఎం డి లో నీళ్ళు లేకపోతే రైతుల పక్షాన మీరు ముఖ్యమంత్రి పైన తిరుబాటు చేయాల్సిన పరిస్థితి ఉంది.మీరు కనుక రైతుల పక్షాన మాట్లాడక పోతే ప్రజలు మిమ్మల్ని గ్రామ పొలిమేరల నుండే తరిమి కొడతారు.రైతులను మీరు ఆషామాషి గా తీసుకుంటున్నారు.
రైతులు నోరులేని వారు, ఏమి అడగలేరు అని, వీళ్ళకి ఏమి తెలుసు అనుకుంటున్నారు..
కానీ రైతులు మీకు తగిన ప్రాయచిత్తం చేస్తారు అని హెచ్చరిస్తున్న.
తక్షణమే దేవాదుల ప్రాజెక్ట్ పై సమీక్ష ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.
ఈ నాయకుల తప్పిదం వల్ల పొట్టదశలో ఉండే పొలాలు ఎండబెట్టుకుని రైతులు నష్టపోయారు.
కాబట్టి ఇప్పటికైన సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం.సాక్షాత్తు మీ ఎమ్మెల్యేలే అంటున్నారు కమిషన్ల మీద కాలయాపన చేస్తున్నారు అని, మా ముఖ్యమంత్రి కి చేత కాదు అని అంటున్నారు.మీరు మీ పార్టీలో ఉండే నాయకులకే సమాధానం చెప్పలేక పోతున్నారు.కాబట్టి ఇప్పటికైన రైతుల పై రాజకీయాలు చేయవద్దని విజ్ఞప్తి చేస్తూ, రైతుల ప్రయోజనాలపై, రైతు సంక్షేమం పై పనిచేయాలని రైతుల పక్షాన కోరారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్,డా. హరి రమా దేవి, దేవమ్మ, కర్ర సోమిరెడ్డి, నాగుర్ల కృష్ణమూర్తి, గుండె మల్లేష్, పడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయండి.

**– హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం ను సక్సెస్ చేయండి..**
**– బిజెపి నేత, మాజీ మేయర్ సునీల్ రావు**



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 7**
రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసేలా చూడాలని , పార్టీ సూచన మేరకు ఆగస్టు 10 నుండి 15 వరకు చేపట్టాల్సిన తిరంగా యాత్ర ప్రోగ్రాంలను సక్సెస్ చేయాలని బిజెపి నాయకులు, మాజీ మేయర్ సునీల్ రావు పిలుపునిచ్చారు. బిజెపి ఈస్ట్ జోన్ ఆధ్వర్యంలో గురువారం రోజున తిరంగా అభయాన్ సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజలతో కలిసి తిరంగా యాత్ర కార్యక్రమాలు నిర్వహించాలని, దేశభక్తి పూరిత కార్యక్రమాలు చేపట్టేలా ప్రోగ్రాములు నిర్వహిస్తూ , దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలు , శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే. పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించింది అన్నారు. అందులో భాగంగా ఆగస్టు 10 నుండి 15 వరకు నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు. మన త్రివిధ దళాలను ప్రశంసిస్తూ, వీరుల త్యాగాలను గుర్తిస్తూ ప్లకార్డులు ప్రదర్శించాలని సూచించారు. 13 నుండి 15వ తేదీ వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలన్నారు. ఆగస్టు 12 నుండి 14 వరకు స్వాతంత్ర పోరాటకు స్మారక చిహ్నాలు, స్వాతంత్ర ఉద్యమంలో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు , యుద్ధ స్మారక చీనాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అన్ని ప్రాంతాలలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి, మహనీయులకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించే ప్రోగ్రాములు నిర్వహించాలన్నారు. మాజీ సైనికులు, అమరవీరులు, మాతృభూమి సేవలో ప్రాణాలర్పించిన పోలీసుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను సన్మానించాలని, ఆగస్టు 14న విభజన గాయాల స్మృతి దినం సందర్భంగా తగిన బ్యానర్లు , ప్లకార్డులతో మౌన ప్రదర్శనలు , మీటింగ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రోగ్రామ్లలో ప్రజా ప్రతినిధుల క్రియాశీలక భాగస్వామ్యం ఉండేలా చూడాలని తెలిపారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ దేశభక్తిని చాటి చెప్పుకోవడానికి హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయడానికి పార్టీ శ్రేణులు అందరూ తగిన కృషి చేయాలన్నారు. ఇట్టి సమావేశంలో ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి మాసం గణేష్ , మాజీ కార్పొరేటర్ లెక్కల వేణు , పాశం తిరుపతి , రాజు , బెల్లం నరేందర్ , సాగర్, అనిల్ తదితరులతోపాటు ఈస్ట్ జోన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

**– మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

**కరపత్రం ప్రతినిధి గీసుకొండ:**
ఎలుకుర్తి గ్రామానికి చెందిన మార్త భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన కుమారులు డాక్టర్ మార్త రమేష్ (నిమ్స్ లైజనింగ్ ఆఫీసర్), అడ్వకేట్ సత్యనారాయణ, టీచర్ రవీ కృష్ణలను బీజేపీ నేత, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షుడు చొక్కం శ్రీనివాస్, నాయకులు గట్ల బిక్షపతి, గ్రామ ప్రజలు వాడికారి తిరుపతి, జయపాల్ రెడ్డి, కొట్ర రఘుపతి రెడ్డి, సిందే విజయ్, తుమ్మనపల్లి నరేష్, తిప్పారపు రవీందర్, ఏకాంబ కమలాకర్, ఏకాంబ సురేష్, మోటే నాగరాణి, దుకిరే రమేష్, నాగూర్ల బాలరాజ్, తిరుపతి, గోపాల్ తదితరులు పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన అధికారి.

**కరపత్రం ప్రతినిధి నర్సంపేట ఆగస్టు 7**
- గట్టు ప్రైమరీ హెల్త్ సెంటర్ దగ్గర ఉన్న 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన 108 జిల్లా అధికారి డి రత్నమయ్య.
- వీధిలో భాగంగా ఈరోజు గట్టు 108 అంబులెన్స్ లోని రికార్డులు పరిశీలించడం జరిగింది. అలాగని ఆక్సిజన్ మరియు మెడికల్ ఎక్విప్మెంట్ మరియు మెడిసిన్స్ చెక్ చేయడం జరిగింది.
-ఈ సందర్భంగా గట్టు మండల ప్రజలందరూ అత్యవసర పరిస్థితుల్లో 108 కాల్ చేసి వినియోగించుకోవాల్సిందిగా కోరడమైనది.
-108 అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉంటుంది.
-108 కి కాల్ చేసిన ప్రతి ఒక్కరికి దగ్గరకు మా సిబ్బంది తక్షణమే బయలుదేరి 10 నుంచి 15 నిమిషాలలో సేవలందించడానికి సిద్ధంగా ఉన్న 108 అంబులెన్స్

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం


**కరపత్రం ప్రతినిధి ఆత్మకూరు**
పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ అన్నారు. గురువారం హసన్ పర్తి మండలం చింతగట్టు వద్ద ఆత్మకూరు మండల పారిశుద్ధ్య కార్మికులు మంద కృష్ణ ను కలసి వినతి పత్రం అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లో ముఖ్య పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించే దిశగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. 25 వేల వేతనం, ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యాక్రమంలో తనుగుల నరేష్, గణిపాక శ్రీను, ప్రసన్న, రమ, పద్మ, పూల, తదితరులు పాల్గొన్నారు..

# గిరిజన గ్రామాల్లో మొబైల్ వైద్య శిబిరాలు ఏర్పాటు - వైద్యురాలు దుర్గ భవాని

**కరపత్రం ప్రతినిధి న్యూస్.**
పినపాక పిహెచ్సి పరిధిలోని చింతలపూడి గ్రామంలో (గొట్టి కోయ అంతర్భాగం) గురువారం నాడు మొబైల్ వైద్య శిబిరం నిర్వహించబడింది.. ఈ శిబిరాన్ని పినపాక పిహెచ్సి నుండి ప్రసూతి మరియు శిశు ఆరోగ్యం (ఎంసిహెచ్) మరియు ఎపిడెమిక్ బృందం నిర్వహించింది. డాక్టర్ అనిల్ కుమార్ మరియు స్టాఫ్ నర్స్ రాజరాజేశ్వరి పినపాక వైద్య అధికారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న వైద్య బృందంలో సభ్యులుగా ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చింతలపూడి గ్రామం వంటి గిరిజన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం మరియు వివిధ సంస్థలు ఇలాంటి వైద్య శిబిరాలు మరియు ఆరోగ్య కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తాయని వైద్యురాలు దుర్గ భవాని తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రాథమిక ఆరోగ్య సేవలు, విద్య, వంటి గిరిజన వర్గాలు ఎదుర్కొంటున్న నిర్దిష్ట ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడంపై దృష్టి సారించాము అని ఆమె తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాలు చేపట్టాలి

**కరపత్రం ప్రతినిధి న్యూస్ నెట్వర్క్ :**
ఈరోజు తెలంగాణ అన్ని జిల్లాలోని ఉండబడే విద్యార్థి ఉద్యమ నాయకులను, మేధావులను, కుల సంఘాల నాయకులను సమన్వయంపర్చి.. బీసీ పవర్ కు రాష్ట్రంలో ఉండబడిన మేధావి వర్గం నుండి సలహాలు సూచనలు తీసుకొని.. ఒక బీసీల శక్తిగా.. బీసీలకు రాజకీయ పవర్ ను,అందించే విధంగా రాజకీయ శక్తిగా ఎదిగే విధంగా వందకు వందశాతం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలుపుతూ.. ముఖ్యంగా ఇంతవరకు ప్రభుత్వ ఫలాలను అందుకొని, రాజకీయ పదవులు పొందని, కులాలను గుర్తించి వారికి రాజకీయ అవకాశాలు కల్పించే దిశగా బీసీ పవర్ పాటుపడుతుందని తెలుపుతూ.. ప్రతి కులంలో పోరాడే యోధులను కలుపుకొని వారి యొక్క శక్తి ఆ కులాని వరకే ఉండకుండా.. బీసీ సమాజానికి వారి శక్తి అవసరం అనే విషయాన్ని వారికి తెలియపరుస్తూ.. పూలే,మండల్ వారసులను ఏకం చేస్తూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సమాజం కోసం బీసీ పవర్ పనిచేస్తుందని బిసి పవర్ రాష్ట్ర అధ్యక్షులుగా నేను అందరికీ తెలియపరచడం జరుగుతుంది.. ముఖ్యంగా వయసులో చిన్నవారా పెద్దవారనే కోణంలో మేధావులు ఆలోచించొద్దని ఎవరి శక్తి మేరకు వారు పని చేసినప్పటికీ మన గమ్యం చేరడంలో జాప్యం జరుగుతుందని అన్నారు..



ముఖ్యంగా బీసీలలో లక్ష్యం సాధించడంలో వెనుకడుగు వేయొద్దని.. మన బీసీ సమాజం సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పిటిసిలుగా గెలవగానే అక్కడితో ఆగిపోవద్దని.. ప్రతి ఉద్యోగంలో ప్రమోషన్ ఉన్నట్టు, ఒకసారి సర్పంచిగా గెలిచిన మన బీసీ వ్యక్తి వెంటనే తర్వాత ఎలక్షన్ లో జెడ్పిటిసి గా, అవసరం అనుకుంటే జిల్లా పరిషత్ చైర్మన్ గా, ఎదగాల్సిన అవసరం ఉందని చిన్న పదవితో సరిపెట్టుకోవద్దని బీసీ పవర్ తెలియపరుస్తుంది.. 30 ఏళ్లుగా బీసీలు సర్పంచులు గానే మిగిలిపోతున్నారు, అదే అగ్రవర్ణాలు 30 ఏళ్ల కింద వార్డు మెంబర్ గా గెల్వని వాళ్ళు ఈరోజు రాజ్యంలో వాళ్ల వాటాను దక్కించుకున్నారు, మన కళ్ళ ముందే సర్పంచిగా గెలిచిన వాళ్ళు ఎలా మంత్రులుగా చలామణి అవుతున్నారు . ఇకనైనా బీసీ సమాజం ఆలోచన ఆలోచన చేయాలి మన బలాన్ని మనం గుర్తించుకోవాలి.. అందుకోసం ఈ సమాజాన్ని మేల్కొల్పడం కోసం ఈ సమాజాన్ని చైతన్య పరచడం కోసం బీసీ పవర్ నిరంతరం పనిచేస్తుందని అందులో బీసీ భావజాలం బీసీ హక్కుల కోసం కుల సంఘాల హక్కుల కోసం పనిచేసే వారు ఎవరైనా వారికి బీసీ పవర్ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారిని స్వాగతిస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుంది... ముఖ్యంగా.. యువత రాజకీయాల్లోకి రావాలని.. వారు రాజకీయాల్లోకి వచ్చే ముందు బీసీ ప్రజాసంఘాల్లో పనిచేసి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని రాజకీయ అవకాశాలు పొందాలని.. యువత రాజకీయాల్లోకి రావాలి అని అంటే పార్టీలో చేరాలని కాదు అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్న నేను మీ ఆబోతు రాజు యాదవ్ గా ఇంతవరకు ప్రభుత్వ ఫలాలు అందరి వాళ్ల కోసం నా శక్తి మేరకు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. ఈ యొక్క బీసీ ఉద్యమంలో బీసీ భావజాలం ప్రదర్శించాల్సిన వ్యక్తులు వెనకడుగు వేయొద్దని ప్రతి ఒక్కరూ బిసి నినాదంతో బీసీల ఐక్యతకు కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందని తెలుపుతున్నాను

## కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ ఎన్నికల సమీక్ష సమావేశం..

– పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నేతలు..



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ ఎన్నికల సమీక్ష సమావేశం నియోజకవర్గ ఈఆర్వో కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ పార్టీ రాజకీయ పార్టీల నేతలతో సమీక్ష సమావేశం జరిగింది . ఎన్నికల అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. కాంగ్రెస్ పార్టీ నుండి మడుపు మోహన్ ,బిజెపి నుండి గుగ్గిలపు రమేష్, నాంపల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ నుండి సత్తినేని శ్రీనివాస్, టిడిపి నుండి కళ్యాడపు ఆగయ్య, సిపిఎం నుండి వాసుదేవరెడ్డి తదితరులు హాజరయ్యారు.

## కారు చెట్టుకు ఢీకొట్టడంతో అక్కడక్కడే మృతి చెందిన ఇద్దరు.



**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
మెదక్ జిల్లా శివంపేట్ మండలం సాగర్ మెట్ల వద్ద మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల పంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల సమీపంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేటకు చెందిన కొడకంచి బాలమణి, నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ ఆంజనేయులు కారులో శివ్వంపేట నుండి నర్సాపూర్ వైపు వెళుతున్నారు. ఈ క్రమంలోనే చాకరి మెట్ల సమీపంలో మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో బాలమణి, డ్రైవర్ ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

## మంథని రెనే హాస్పిటల్ లో పిల్లల ఓ.పి వైద్య సేవలు ప్రారంభం.



**కరపత్రం ప్రతినిధి మంథని ఆగస్టు 7**
గోదావరిఖని కి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డా" సత్యం బాబు మంథని పట్టణంలోని రేనే హాస్పిటల్ లో పిడియట్రిక్ ఓ పి వైద్య సేవలు ప్రారంభించినారు. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా.బంగారి స్వామి మాట్లాడుతూ చిన్న పిల్లల వైద్య సేవలు ప్రతి మంగళ , గురువారం ఉ:9:00 గం నుండి 11:30 వరకు అందుబాటులో ఉంటాయని, మారుమూల గ్రామీణ ప్రాంతాలకు కూడా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.సత్యం బాబు సేవలు మంథని రెనే హాస్పిటల్ లో అందుబాటులోకి తీసుకు రావడం జరిగింది అని అన్నారు. రాబోయే రోజుల్లో మంథని పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలకోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వీలైనంత వరకు సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ శాసన సభ్యులు శ్రీ చందుపట్ల రాంరెడ్డి, పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖని అంగన్వాడి సెంటర్‌లో పాము కలకలం

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 07:**
గోదావరిఖని బాబూజీ నగర్ అంగన్వాడి సెంటర్‌లో పాము ప్రవేశించి కలకలం రేపింది.శిశువులంతా ఆ సమయంలో సెంటర్లో ఉండటంతో స్థానికులు భయంతో పరుగులు తీశారు. సిబ్బంది అప్రమత్తమై వెంటనే బయటకు పిల్లలను తరలించారు. సమాచారం అందుకున్న 60 వ డివిజన్ కి చెందిన మేకల అబ్బాస్ ఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రవేశించిన పాము. విషపూరితమైనది కావడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది.సునాయాసంగా పామును పట్టుకున్న మేకల అబ్బాస్ ప్రదర్శించిన చొరవను స్థానికులు ప్రశంసించారు. పాము బహిరంగ ప్రదేశంలోకి తీసుకెళ్లి వన్యప్రాంతంలో వదిలేశారు. ఈ ఘటనపై స్థానిక ప్రజల్లో భయం నెలకొంది. అంగన్వాడి కేంద్రంలో భద్రతా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



# చేనేత వస్త్రాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక...

– చేనేత పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక...
– తిరంగా అభియాన్ ప్రోగ్రాంను సక్సెస్ చేయాలి ..
– బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...





**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
చేనేత వస్త్రాలు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని , చేనేత పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక లాంటిదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు గురువారం రోజున తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ ,బిజెపి నేత మాజీ జెడ్పిటిసి ల ఆధ్వర్యంలో మండలంలోని పచ్చునూర్ , తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించారు. అనంతరం మండల కార్యాశాల , తిరంగా అభియాన్ ప్రోగ్రాం కు సంబంధించిన సన్నాక సమావేశం జరిగింది. ఆయా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ భారతదేశంలో చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి , చేనేత కార్మికులను గౌరవించడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా 1905 లో బ్రిటిష్ ఉత్పత్తులను బహిష్కరించడం ద్వారా స్వదేశీ ఉద్యమం ప్రారంభమైందన్నారు. ప్రధానంగా ఈ ఉద్యమం దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం , స్థానిక చేనేత పరిశ్రమను బలోపేతం చేయడం వంటి లక్ష్యాలతో ముందుకు కొనసాగిందన్నారు. భారత్లో చేనేత రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని , గ్రామాల్లో వ్యవసాయం తర్వాత అత్యధిక జనాభాకు ఈ రంగమే ఉపాధి కల్పిస్తుందన్నారు. చేనేత పరిశ్రమతో ఎన్నో కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు. 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కట్టుబడి పని చేస్తుందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. తిరంగా అభియాన్ ప్రోగ్రామ్ ను సక్సెస్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ తో దేశ ఖ్యాతినీ విశ్వానికి చాటి చెప్పడం జరిగిందన్నారు. భారతదేశ శక్తి సామర్థ్యాలు నేడు ప్రపంచ దేశాలు గుర్తించాయని , , దేశంలో ఉండే కాంగ్రెస్ , ఇతర ప్రతిపక్ష పార్టీలకు మాత్రం గుర్తించడం లేదని , ఆపరేషన్ సింధూరపై పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తూ దేశాన్ని కించపరిచేలా వ్యవహరించడం దౌర్భాగ్యమన్నారు . బిజెపి నాయకులు కార్యకర్తలు తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా దేశ , త్రివిధ దళాల శక్తిసామర్థ్యాలు , గొప్పతనాన్ని ప్రజలందరికీ వివరించేలా, వాడ వాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలన్నారు. జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా తిమ్మాపూర్ , పచ్చునూరు గ్రామాలలో పలువురు చేనేత వృత్తిదారులు, కార్మికులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి , మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి , బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్ , మధుకర్ రెడ్డి , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిడికే 2,2ఏ గనినీ సందర్శించిన జిఎం



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 07:**
ఆర్జీ.1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ జిడికే 2 &2ఏ సెక్షన్‌లోని భూగర్భగని సందర్శించారు. 2 సీమ్‌లోని ఎస్ఎస్ 13/2ను పరిశీలించారు. జీడీకే 2ఏ సెక్షన్ జీవితకాలం పెంచే భద్రతా అవగాహన, 1 సీమ్‌ను తిరిగి తెరవడం గురించి తన విలువైన సలహాలను కూడా ఇచ్చారు. విధులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా రక్షణ సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. జిఎంతో పాటు డి.రమేష్, ఏజెంట్, టి.శంకర్ భద్రతా అధికారి, ఎస్.హరీష్, ఇంజనీర్ ఉన్నారు.

## కనకం అంకూస్ స్మారక పురస్కారాల ప్రధానోత్సవం



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 07:**
గోదావరిఖని మెయిన్ చౌరస్తా దగ్గరి సింగరేణి ఎస్సీ, ఎస్టీ స్ఫూర్తి భవన్లో డప్పు నాట్యాచార్యులు జనరంజని కళా సంస్థ వ్యవస్థాపకులు అమరకళాకారులు కనకం అంకుస్ 18వ వర్ధంతి సభ కనకం కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సభలో కళాకారులు ముందుగా కనకం అంకూస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కనకం అంకూస్ స్మారక పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది.
రేణిగుంట్ల రాజమౌళి, లెల్లెల వెంకటేశ్వరరావు, తాటిపాముల నరసయ్య, పాలపర్తి నాగరాజు, కొట్టే సాంబరాజు, పుల్లూరి సంతోష్ లను పురస్కారాలతో సన్మానించారు. కళా సమాఖ్య సలహాదారులు కాసుపాక రాజమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కనకం అంకూస్ కుమారుడు గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య, ప్రధాన కార్యదర్శి మాద శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సోగాల వెంకటి, ప్రచార కార్యదర్శి నాగుల శ్రీనివాస్, అట్లా జగ్గయ్య, వీరేందర్, బీరుక లక్ష్మణ్, పరమాత్మ, నూకల మొండి, సలిగంటి సంపత్ పాల్గొన్నారు.

## అంగన్వాడీలో అక్షరాభ్యాసం, శ్రీమంతాలు



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 06:**
రామగుండం ప్రాజెక్టులోని అల్లూరు సెక్టార్ లో తల్లిపాల వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అక్షరాభ్యాసం శ్రీమంతాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ అలేఖ్య పటేల్ మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు కంపనిసరిగా పట్టించాలని, ముర్రుపాలలో పిల్లల ఇమ్యూనిటీ పవర్ ఉంటుందని, తప్పనిసరి తల్లి బిడ్డకు ఆరు నెలలు తప్పకుండా తల్లి పాలు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరు సెక్టార్ సూపర్వైజర్ మమత, టీచర్స్ పల్లె సునీత, పూసల స్వప్న, ఆవుల స్వప్న, అన్నపూర్ణ, తార, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటించిన మహిళలకు గిఫ్ట్ లు పంపిణీ



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 07:**
ట్రాఫిక్ నిబంధనలు పాటించిన మహిళలకు రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించిన మహిళలకు గిఫ్ట్ లు పంపిణీ చేశారు. గురువారం మున్సిపల్ జంక్షన్ వద్ద ఎసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, హరి శేఖర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాహనదారులు హెల్మెట్ ధరించి నడిపిన మహిళలకు ఏసిపి ఆధ్వర్యంలో గిఫ్ట్ లుగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, వాహనానికి సంబంధించిన పత్రాలు ఉండాలని, త్రిబుల్ రైడ్, సిగ్నల్ జంప్ లు, స్వీట్ డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మద్యం తాగి వాహనం నడప రాదని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ ధరించి వాహనం నడిపిన మహిళలు మరికొందరికి ఆదర్శంగా ఉండాలని, ట్రాఫిక్ పోలీసులు ఫైన్ కొట్టడమే కాదు ట్రాఫిక్ రూల్ పాటించిన వారికి గిఫ్ట్ పంపిణీ కార్యక్రమం ప్రజలలో మార్పు రావాలని ఈ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు.

## సింగిరెడ్డి పల్లెలో ఉచిత మెడికల్ క్యాంప్



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 07:**
ఆర్.జి 1 ఏరియా పరిదిలోని ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా రామగుండం ఏరియా 1 జీఎం డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు ఎసిఎంఓ డాక్టర్ అంబిక సూచనతో ప్రభావిత గ్రామమైన సింగిరెడ్డి పల్లెలో ఉచిత మెడికల్ క్యాంప్ ను నిర్వహించారు. సింగరేణిలోని అన్ని ఏరియాలలో ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఉచిత వైద్య శిభిరాలను నిర్వహిస్తోంది. ప్రజల ఆరోగ్య విషయంలో సింగరేణి ఉద్యోగులతో పాటు ప్రభావిత గ్రామా ప్రజల ఆరోగ్య విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నదనీ, ఇందులో భాగంగా మెడికల్ క్యాంప్ లో సీజనల్ వ్యాధులు పరిక్షలు చేయటం జరిగిందన్నారు. జ్వరం, జలుబు, బిపి, షుగర్, చర్మ వ్యాధులు, కంటి సమస్యలు తదితర పరిక్షలు చేసి తగిన మందులను పంపిణీ చేశారు. వర్షాకాలం దృష్ట్యా ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు, సిజనల వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను వివరించారు. ఈ రోజు నిర్వహించిన మెడికల్ క్యాంప్ కు సుమారు 125 మంది హాజరు కావటం జరిగిందని హెల్త్ ఆఫీసర్ డా. కారం పద్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డా. కారం పద్మ, సినియర్ పిఒ హనుమంత రావు, డాక్టర్ ఉదయ్ కుమార్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.